మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

## ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం




3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 49 | ఆదివారం | 20 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## ప్రామిసరి నోట్లు..

# వ్యాపారులకు కోట్లు




- మార్కెట్లో విచ్చలవిడిగా..వడ్డీ వ్యాపారం
- అక్షరాలా రూ.2 అంటూ..లక్షణంగా రూ.10,రూ.20ల మేర అక్రమ వడ్డీల..వసూళ్లు
- రాబంధుల కబంధ హస్తాల్లో..బాధితులు
- కుదేలవుతోన్న సామాన్య,మధ్య తరగతి కుటుంబాలు
- స్పందించ(లే)ని..చట్టం

"...కర్నూలు జిల్లాకు చెందిన ఓ సాధారణ రాజకీయ నాయకుడు..ఓ ప్రముఖ రాజకీయ నాయకుడి పంచన చేరి, పేరు,ఆస్తులు గడించి ఆ ఆస్తులను ధన రూపేణా మలచుకుని వడ్డీ వ్యాపారం మొదలెట్టాడు. కొన్నేళ్లలోనే ప్రామిసరి నోట్లతో బడుగు,బలహీన వర్గాల వారికి వడ్డీలకు డబ్బులిచ్చి వారి ఆర్థిక బలహీనతను అడ్డం పెట్టుకుని..అనతి కాలంలోనే కోట్ల కెదిగాడు..."

"...అవే ప్రామిసరి నోట్లతో వడ్డీ వ్యాపారం చేసిన మరో వ్యాపారి రూ.10 లక్షల మేర ఓ అవసరార్థుడికి రుణమిచ్చాడు. 3 ఏళ్లయినా సదరు రుణ గ్రహీత వడ్డీ,అసలు మొత్తాలను చెల్లించలేని నేపథ్యంలో తాను అనధికారికంగా తనఖా పెట్టిన ఇంటి నుంచి యజమానిని గెంటేసి, ఆ ఇంటిని కబ్జా చేశాడా వడ్డీ వ్యాపారి..అయినా బాధితుడేం చేయలేక, కిమ్మనుండిపోవాల్సిన.. దుస్థితి..."

"...నంద్యాల జిల్లాలో తమ పూర్వీకుల ఆస్తులను వచ్చినకాడికి తెగనమ్ముకున్న ఓ సామాన్య వ్యక్తి..తానెలా జీవితాన స్థిరపడాలని యోచించాడు. జీవితాన ఎదగాలన్నది అందరికీ సహజంగా ఉండే ఆశే. కానీ అందుకు తానెంచుకున్న మార్గమే సక్రమమైంది కాదు. ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి నిర్ణీత రుసుములు చెల్లించకుండా సామాన్య,దిగువ మధ్యతరగతి వర్గాల తనకనుగుణంగా మలచుకునేందుకు ఆస్కారమున్నప్రామిసరి నోట్లతో వడ్డీ వ్యాపారం చేస్తూ కేవలం కొన్నేళ్ల వ్యవధిలోనే కోట్లకు పడగలెత్తాడు..."

**ఇలా..చెప్పుకుంటూ పోతే ఒకటా, రెండా..కోకొల్లలు..కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో నెలకొన్న ప్రామిసరి నోట్ల వడ్డీ వ్యవహారంపై మన గళం అందిస్తున్న ప్రత్యేక కథనమిది...**

(యస్.బి.నందకిషోర్,మన గళం ప్రత్యేక ప్రతినిధి) : కొందరి అత్యవసరం మరి కొందరికి ఆదాయా వనరుగా మారుతోంది. కొందరి ఆర్థిక బలహీనత ఇంకొందరికి కాసుల వర్షం కురిపిస్తుంది. మొత్తం మీద కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ఈ అక్రమ, ఆర్థిక లావాదేవీలైతే యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రతి వంద మందిలో కనీసం 90 శాతం మంది సామాన్య, మధ్యతరగతి వర్గాలే ఉంటాయన్నది విశ్లేషకుల అంచనా. ఈ మేరకు కొడుకు చదువుకో, కూతురు పెళ్లికో, మనవడి బారసాలకో, మనవరాలి మరే శుభకార్యానికో ఈ సామాన్య, మధ్యతరగతి వర్గాల వారు ద్రవ్య నిమిత్తం అంటే డబ్బు కోసం కొందరి వద్ద చేజాచక తప్పని దుస్థితి. అయితే అవసరం కోసం అర్థించి, చేజాచినా డబ్బు పుట్టని పరిస్థితుల్లో



బ్యాంకులు సైతం ఆ,యా వర్గాల వారిని ఆదుకుంటున్న దాఖలాలు దాదాపుగా తక్కువే. అంటే ఈ ఇరు వర్గాలకు చెందిన వారు ఏదో ఓ సందర్భాల్లో నిర్ణీత సమయాల్లో తాము తీసుకున్న మొత్తాలకు దంచనుగా నెలవారీ కంతులు చెల్లించలేక డీఫాల్టర్లుగా మారడం అత్యంత సహజమే. సర్వసాధారణం కూడానూ. అసలే కుటుంబాల్లో తిని కూర్చునే వారు కొందరైతే, తాము చదివిన చదువుకు తగిన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించలేదని వగస్తూ మిన్నకుండిపోయేవారు ఇంకొందరు. ఈ

2లో..



## సబ్ మెరైన్లకు ఆపద్బాంధవుడు

# ఐఎన్ఎస్ నిస్తార్


**- ఆపదలో చిక్కుకొనే సబ్ మెరైన్‌లను రక్షించేందుకు ఐఎన్ఎస్ నిస్తార్ నౌక**

మన గళం, న్యూఢిల్లీ : భారత నావికాదళ అమ్ములపదలోకి మరో అస్త్రం చేరింది. ఆపదలో చిక్కుకొనే సబ్ మెరైన్‌లను రక్షించేందుకు ఐఎన్ఎస్ నిస్తార్ నౌక నావికాదళంలో తన సేవలను ప్రారంభించింది. నావికాదళ అధికారులు, ఉద్యోగులు మధ్య కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి నిస్తార్ ను ప్రారంభించారు. విశాఖ తూర్పు నావికాదళ ప్రధాన కేంద్రంలో వేడుకగా ఈ కార్యక్రమం జరిగింది. ఇంతకీ నిస్తార్

2లో..

## గూగుల్, మెటాకు

# ఈడీ నోటీసులు





**- గూగుల్, మెటాలు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నట్టు ఆరోపణ**

మన గళం డెస్క్ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేడు టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాకు నోటీసులు ఇచ్చింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై దర్యాప్తు చేస్తున్న ఈడీ ఈ నెల 21న తమ ముందు హాజరు కావాలని ఆదేశిస్తూ సమన్లు జారీచేసింది. కాగా, ఎంతోమంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగడం ప్రాధాన్యం సంతరించుకుంది. మనీలాండరింగ్, హవాలా వంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై దర్యాప్తు జరుగుతున్న వేళ గూగుల్, మెటా రెండూ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నట్టు ఈడీ ఆరోపించింది. ఈ రెండు కంపెనీలు వెబ్‌సైట్లలో బెటింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రకటనలు ప్రదర్శిస్తున్నాయని పేర్కొంది. ఇది అక్రమ కార్యకలాపాల విస్తృతికి దోహదం చేస్తోందని ఆరోపించింది. పలువురు హై ప్రొఫైల్ సెలబ్రిటీలు కూడా ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## ఏపీలో 'హరి హర వీరమల్లు'

# టికెట్ ధరల పెంపు

**- తొలి 10 రోజులు రేటు పెంచుకోవడానికి ఏపీ ప్రభుత్వం అనుమతి**



మన గళం, అమరావతి : పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'హరి హర వీరమల్లు' ఈ నెల 24న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రంలో పవన్ సరసన నిధి అగర్వాల్ నటించింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏఎం రత్నం ఈ చిత్రాన్ని నిర్మించారు. మరోవైపు ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి ఏపీ ప్రభుత్వం అనుమతించింది. సినిమా విడుదలైన తొలి రెండు వారాల పాటు రేటు పెంచుకోవడానికి అనుమతించాలని చిత్ర నిర్మాత ప్రభుత్వాన్ని కోరారు. అయితే, తొలి 10 రోజులకు రేటు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో లోయర్

2లో..

## హత్యా రాజకీయాలు చేసే వాళ్లు

# అవసరమా?

- ఏపీని స్వచ్ఛాంధ్రగా మారుస్తూ అనేక అవార్డులు సాధిస్తున్నాం
- రాష్ట్రాభివృద్ధి కోసం ఒక్కోనెల ఒక్కో కార్యక్రమం చేపట్టాం
- నేరచరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు
- రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయం చేశారు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మన గళం, తిరుపతి : తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రసంగం చేశారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా మారుస్తూ అనేక అవార్డులు సాధిస్తున్నామని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ఏపీకి ఐదు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు వచ్చాయని, అవార్డులు సాధించిన వారం దరికీ అభినందనలు

2లో..

## ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్

# మరోమారు వ్యాఖ్యలు




**- వైట్‌హౌస్‌లో రిపబ్లికన్ చట్టసభ్యులకు ట్రంప్ ప్రైవేటు విందు**

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు స్పందించారు. ఈ ఘర్షణలో 'ఐదు జెట్లు కూలిపోయాయని' పేర్కొన్నారు. అమెరికా శ్వేతసౌధంలో రిపబ్లికన్ చట్ట సభ్యులకు ఇచ్చిన ప్రైవేటు విందులో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఏ దేశానికి చెందిన జెట్లు కూలిపోయాయన్న విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. నిజానికి విమానాలను ఆకాశంలోనే పేల్చేశారు. ఐదు, ఐదు, నాలుగు లేదంటే ఐదు జెట్లు.. ఐదు జెట్లు అనే

2లో..



## లోకేష్-ఆనంద్ మహీంద్రా

# మధ్య ఆసక్తికర సంభాషణ

ఇంటర్నెట్ డెస్క్: ఏపీ మంత్రి నారా లోకేష్ - మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా మధ్య సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆసక్తికర సంభాషణ జరిగింది. మహీంద్రా కంపెనీ నుంచి కొత్తగా ఫ్యూరియో-8 ట్రక్కులు మార్కెట్లోకి విడుదలైన సందర్భ

2లో..

## టీడీపీ దుష్ట సంస్కృతికి

# ఈ వ్యాఖ్యలు నిదర్శనం

**- రోజాపై టీడీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు... తీవ్రస్థాయిలో స్పందించిన జగన్**



మన గళం, అమరావతి : వైసీపీ నేత, మాజీ మంత్రి రోజాపై నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టుగా ఆరోపణలు రావడం తెలిసిందే. గత కొన్నిరోజులుగా వైసీపీ నేతలు భానుప్రకాశ్ పై నిప్పులు చెరుగుతున్నారు.

2లో..

## భార్యలు చనిపోయిన భర్తలకు

# పెన్షన్ ఇవ్వాలి



మన గళం, అమరావతి : రోజురోజుకు ప్రజలు రాజకీయ నాయకులను అడిగే కోరికలు ఎంత విచిత్రంగా ఉన్నాయో అనంతపురం జిల్లాలో జరిగిన ఓ సంఘటనే నిదర్శనం.

2లో..


## సబ్ మెరైన్లకు ఆపద్బాంధవుడు

# ఐఎన్ఎస్ నిస్తార్



విశేషాలు ఏంటి..? భారత రక్షణ రంగానికి ఆయువుపట్టు నౌక దళం. మూడు వైపుల సముద్రం ఒకవైపు పర్వతాలు ఉన్న భారతదేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది నేవీ. అటువంటి నేవీ మరింత బలోపేతం దిశగా దూసుకుపోతోంది. ఇటీవల సబ్ మెరైన్లను గుర్తించి తుదముట్టించే ఐఎన్ఎస్ అర్నాలా తూర్పు నావికా దళంలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా ఆపదలో ఉన్న సబ్మెరైన్ల రక్షణ కోసం, రెస్క్యూ ఆపరేషన్ కోసం మరో నౌక తూర్పు నావికాదళంలో చేరింది. ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి, నేవీ అధికారులు షిప్ యార్డ్ సిఎండి సమక్షంలో ఐఎన్ఎస్ నిస్తార్ ను కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆపదలో చిక్కుకునే జలాంతర్గాములను రక్షించడానికి ఆధునిక పరిజ్ఞానంతో 'ఐఎన్ఎస్ నిస్తార్' నౌకను నిర్మించారు. విశాఖ షిప్ యార్డ్ లో నిస్తార్ రూపు దిద్దుకుంది. ప్రత్యేక డైవింగ్ టీమ్, బహుళపక్ష వినియోగ డెక్‌లు, హెలికాప్టర్ కలిగి ఉండటం ఈ ఐఎన్ఎస్ నిస్తార్ ప్రత్యేకతలు అని అన్నారు నేవి చీఫ్ దినేష్ త్రిపాఠీ. డైవింగ్ సపోర్ట్ నౌక ఐఎన్ఎస్ నిస్తార్ ను హిందుస్థాన్ షిప్ యార్డ్ తయారు చేసింది. ఈ నౌక విశాఖ కేంద్రంగా సేవలు అందించనుంది. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ నౌక రూపు దిద్దుకుంది. దాదాపు 15 సార్లు సీ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసింది ఈ నిస్తార్ నౌక. తూర్పు నావికాదళం ప్రధాన కేంద్రంగా నిస్తార్ సేవలందిస్తుంది.

# ప్రామిసరి..నోట్లు వ్యాపారులకు...కోట్లు



క్రమంలో కుటుంబాల్లో ఏ ఒక్కరో, ఇద్దరో మాత్రమే సంపాదిస్తూ, తతిమ్మా కుటుంబ సభ్యులందరినీ పోషించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. డిగ్నిటీ ఆఫ్ లేబర్ అనే వాస్తవ సిద్ధాంతానికి తిలోదకాలిస్తున్న సమయంలో, మరో పక్క నిత్యావసర సరుకుల ధరలేమో కొండెక్కి కూర్చోగా, ఇంకోవైపు కూరగాయల ధరలు సైతం కొండవీటి చేంతాడులా దిన,దినానికీ పైపైకి పోతూనే ఉన్నాయి. ఈ దుర్భర, దుర్వ్యవస్థలో కుటుంబ పెద్దలు గత్యం తరం లేని పరిస్థితుల్లో ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ, చేజేతులా తమ గొయ్యి తామే తవ్వుకుంటున్నారు. ఇక మార్కెట్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన, వస్తున్న ఈ ప్రైవేటు వడ్డీ వ్యాపారులు వారి దీన స్థితిని ఆసరాగా తీసుకుని తమ పబ్బం గడుపుకుంటున్నారు. మార్కెట్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకున్న తరుణంలో తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులను అమ్ముకుని, రూ.కోట్లు గడించిన కొందరు అనామక వ్యక్తులు ప్రైవేటు వడ్డీ వ్యాపారాన్ని తమ ఆదాయార్జనగా మలచుకుంటున్న ఘటనలు..కోకొల్లలు. అంటే డబ్బుతో అవసరమున్న సామాన్య,మధ్యతరగతి వర్గాలే వారి టార్గెట్ గా ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి రుసుములూ చెల్లించాల్సిన అవసరం లేని ప్రామిసరి నోట్లతో వడ్డీ వ్యాపారాలు చేస్తూ కోట్లు గడిస్తున్నారు. దాదాపుగా 3 ఏళ్ల కాలం పాటు చెల్లుబాటయ్యే ప్రామిసరి నోట్లలో వడ్డీకి రుణమిచ్చిన వారి పేరు, తీసుకున్న వారి పేర్లుంటాయి. చిరునామాలు సైతం అందులో ఉంటాయి. అయితే..అందులో కేవలం రూ.2 లు మాత్రమే వడ్డీ అంటూ రాసి, వాస్తవానికి రూ.10, రూ.20ల మేర అక్రమంగా అధిక వడ్డీలను వ్యాపారులు రుణ గ్రహీతల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తూ, తమ జేబులను నింపుకుంటున్నారు. దాదాపుగా ప్రతి నెలా కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ఈ ప్రామిసరి నోట్ల వ్యాపారం రూ.కోట్ల మేర అనధికారికంగా కొనసాగుతోండడం గమనార్హం. అయినా పట్టించుకునే నాథులే కరువవడం శోచనీయం.

**అధారాల్లేక పోవడమే..అసలు..సమస్య :**

ఈ ప్రామిసరి నోట్లలో రూ.2 అక్షరాలా వడ్డీ అంటూ రాసి ఉండడమే అసలు సమస్యగా మారింది. ఈ దుస్థితే ఈ అక్రమ వ్యాపారాలకు ఆలంబనగా మారుతోంది. ఎందుకంటే బాధితులు ఈ విషయంలో పోలీసు స్టేషన్లను ఆశ్రయించినా ప్రామిసరి నోట్లలో రూ.2 లే వడ్డీ అంటూ రాసి ఉండడం, ప్రభుత్వ నిబంధనల మేరకు రూ.2ల మేర వడ్డీ వసూలు చేయడం అక్రమం కాని నేపథ్యంలో పోలీసులు సైతం బాధితులు ఫిర్యాదు చేసినా, ఏమీ చేయలేక, చేతులెత్తేస్తున్నారు. ఎందుకంటే ఈ అధిక వడ్డీలన్నవి గుట్టు చప్పుడు కాకుండా, అంటే ఎలాంటి ఆధారాలు, అంటే..ఎలాంటి రశీదులు లేకుండా కొనసాగుతుంటాయి. ఈ నేపథ్యంలో బాధితులు తాము తీసుకున్న మొత్తాలకు అధిక రెట్లలో వడ్డీలు చెల్లిస్తూ, విలవిలలాడిపోతున్నారు. ఇంకొందరు ఈ అధిక వడ్డీలు చెల్లించలేక, తాము ప్రామిసరి నోట్లను రాసి ఇచ్చినా, అనధికారికంగా ఇచ్చిన తమ సొంత ఆస్తుల పత్రాలను తిరిగి పొందలేక, ఆస్తులను ఆ వ్యాపారులకే కట్టబెడుతూ వగస్తున్నారు. మొత్తం మీద శవాల మీద వాలే రాబందుల్లా ఈ ప్రామిసరి నోట్లతో వడ్డీ వ్యాపారులు కోటీశ్వరులవుతుండగా సామాన్య, మధ్యతరగతి వర్గాల బాధితులు మాత్రం మరింత ఆర్థిక భారాలకు లోనై, బతుకుబండిని లాగలేక, బలవన్మర ణాలకు పాల్పడుతున్నారు. అయితే ఇవేవీ వెలుగు చూడని చీకటి నిజాలుగనే మిగిలిపోతున్నాయి. బాధిత కుటుంబాలు మాత్రం కుటుంబ సభ్యులను కోల్పోయి విషాద ఛాయల్లో మునిగిపోతున్నాయి. మరి..కనీసం ఇప్పటికైనా అటు ప్రభుత్వ పాలకులు గానీ, లేదా ఇటు అధికార యంత్రాంగం గానీ స్పందించి, బాధితులు మరిన్ని వెతలు భరించకుండా, అక్రమంగా,అనధికారికంగా విచ్చలవిడిగా కొనసాగుతోన్న ఈ ప్రామిసరి నోట్ల వడ్డీ వ్యాపారాలపై దృష్టి సారించి, కఠిన చట్టాలను అమల్లోకి తెచ్చి, ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి ఆదాయం లేకుండా,అక్రమంగా కొనసాగుతోన్న ఈ వ్యాపార లావాదేవీలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ మరోమారు వ్యాఖ్యలు

అనుకుంటున్నాను. వాటిని పేల్చేశారు" అని ట్రంప్ చెప్పుకొచ్చారు. భారత్‌తో జరిగిన ఘర్షణలో ఆ దేశానికి చెందిన జెట్లను కూల్చివేశామని పాకిస్థాన్ పదేపదే చెబుతోంది. ఇందులో మూడు రఫేల్ యుద్ధ విమానాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అంతేకాదు, భారత పైలట్లను కూడా పట్టుకున్నామని చెప్పింది. అయితే, ఇందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయింది. పాక్ ఆరోపణలను భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ ఉంది. అయితే, భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన విమానాలను భారత్ కోల్పోయిందని ఇటీవల సీడీఎస్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అంగీకరించారు. అయితే, ఆరు విమానాలను తాము ధ్వంసం చేశామన్న పాక్ కథనాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# హత్యా రాజకీయాలు చేసే వాళ్లు అవసరమా?




తెలియజేశారు సీఎం చంద్రబాబు. రాష్ట్రాభివృద్ధి కోసం ఒక్కో నెల ఒక్కో కార్యక్రమం చేపట్టామన్నారు. పర్యావరణాన్ని కాపాడుదాం.. ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం' అని పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు.. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళుతున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు.

ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు.

ఒకప్పుడు ఐటీకి ప్రాధాన్యం.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. 'వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వ సేవలను సులభతరం చేశాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 సర్వీసులు అందుబాటులో ఉన్నాయి.' అని ఆయన చెప్పారు. రాజకీయాలు కలుషితమైపోయాయని తెలిపిన సీఎం చంద్రబాబు.. నేరచరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారని, నేర రాజకీయాలు చేసేవారు మనకు అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్టు.. నేర చరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'నా జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయలేదు. ప్రజల భూములను కబ్జా చేసేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, మతకలహాలను నివారించాం. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారు' అని సీఎం చంద్రబాబు విమర్శించారు.

## ఏపీలో 'హరి హర వీరమల్లు' టికెట్ ధరల పెంపు



క్లాస్ టికెట్ పై రూ. 100, అప్పర్ క్లాస్ టికెట్ పై రూ. 150 పెంచుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మల్టీప్లెక్స్ లలో రూ. 200 వరకు పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. అంతేగాకుండా, విడుదలకు ముందురోజు రాత్రి (జులై 23) పెయిడ్ ప్రీమియర్ షోకు కూడా అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.600 జీఎస్టీ అదనం. మరోవైపు తెలంగాణలో కూడా టికెట్ ధరలను పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి నిర్మాత అర్జీ పెట్టుకున్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన చిత్రం కావడంతో తెలంగాణలో కూడా టికెట్ ధరల పెంపుకు అనుమతి లభించే అవకాశాలు ఉన్నాయి.

# టీడీపీ దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం

తాజా గా, వైసీపీ అధినేత జగన్ తొలిసారిగా ఈ వ్యవహారంపై స్పంది ంచారు. రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడి యాలో భారీ ట్వీట్ చేశారు. మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయం. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, రెండు సార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన నా సోదరి రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం.

వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. నిజం చెప్పాలంటే ఒక మహిళపై అత్యంత హేయంగా ఆరోపణలు చేసి, దుష్ప్రచారం చేసి ఆయన ఉన్నత పదవి పొందారు. అప్పటి నుంచే వ్యక్తిగత దాడులు, స్త్రీలను ద్వేషించే తత్వం తెలుగుదేశం పార్టీకి ఒక బ్రాండ్‌గా మారింది. ధైర్యంగా మాట్లాడే మహిళలను భయపెట్టి వారి నోరు మూయించడానికి నిస్సిగ్గుగా అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో పాటు, విమర్శించడాన్ని ఆ పార్టీ నాయకులు ఒక ఆనవాయతీగా పెట్టుకున్నారు. ఆ కోవలోనే గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది? టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. వారికి ఏ విధంగానూ న్యాయం జరగడం లేదు. ఇకనైనా మాజీ మంత్రి రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాశ్ ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అంటూ జగన్ డిమాండ్ చేశారు.

## లోకేష్–ఆనంద్ మహీంద్రా మధ్య ఆసక్తికర సంభాషణ

ంగా ఆనంద్ మహీంద్రా ఒక ట్వీట్ చేశారు. సాధారణంగా సోషల్ మీడియాలో ఆనంద్ మహీంద్రా ట్వీట్స్ కు మంచి ఆదరణ ఉంటుందన్న సంగతి నెటిజన్లకు తెలిసిందే. అయితే, ఈ సారి ఆనంద్ మహీంద్రా తన సందేశాన్ని తెలుగులో రాశారు. ఆయన ఏమన్నారంటే.. 'ఒక్క నిర్ణయం చాలు... మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండి.' అని రాసి సదరు కొత్త తరహా ట్రక్ గురించిన వీడియో పెట్టారు. సదరు పోస్టుపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. 'తెలుగు ప్రకటన చాలా నచ్చింది సార్. మీ వాహనాలకు ఏపీ పెద్ద మార్కెట్. అంతేకాదు, ఈ యాడ్ తప్పకుండా అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను. అధునాతన ఆటోమోటివ్ వ్యవస్థ పర్యావరణాన్ని కాపాడటానికి, పెద్ద మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవడానికి వీలుకల్పిస్తుంది. మహీంద్రా తయారీ కేంద్రాన్ని ఏపీలో పెట్టాలని, మీ బృందానికి ఆతిథ్యం ఇవ్వడానికి, ఆంధ్రప్రదేశ్ లో అందుబాటులో ఉన్న సమృద్ధి అవకాశాలను చూపించడానికి ఎంతో ఇష్టపడతాను' అని నారా లోకేష్ రీట్వీట్ చేశారు. లోకేష్ ట్వీట్ మీద ఇవాళ ఆనంద్ మహీంద్రా స్పందించారు. మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపారు. "ఏపీలో అనేక అవకాశాలు ఉన్నాయి. ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో మేం కూడా భాగస్వాములమైతే ఎంతో గర్విస్తాం. సోలార్ ఎనర్జీ, సూక్ష్మ నీటిపారుదలతో పాటు టూరిజం వంటి వివిధ రంగాలకు సంబంధించి మా బృందాలు ఇప్పటికే చర్చలు జరుపుతున్నాయి. మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది...

# భార్యలు చనిపోయిన భర్తలకు పెన్షన్ ఇవ్వాలి

రేషన్ కార్డ్ ఇప్పించమని.. పెన్షన్ వచ్చేలా చేయమని.. నల్లా కనెక్షన్ల కోసమని, విద్యుత్ లైట్లు లేవని.. తమ ప్రాంతానికి రోడ్డు కావాలని.. ఇలా అనేక సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేలను కలుస్తూ ఉంటారు కానీ ఓ టీడీపీ కార్యకర్త భర్త చనిపోయిన భార్యలకు పెన్షన్ ఇస్తున్నట్లే. భార్య చనిపోయిన భర్తలకు కూడా పెన్షన్ ఇవ్వాలని అనంతపురం జిల్లా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిని కోరాడు. సింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం తక్కలపల్లిలో ఎమ్మెల్యే బండారు శ్రావణి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో ఓ టీడీపీ కార్యకర్త ఎమ్మెల్యే బండారు శ్రావణిని ఓ వింత కోరిక కోరాడు. భర్త చనిపోయిన భార్యలకు పెన్షన్ ఇస్తున్నట్లే. భార్య చనిపోయిన భర్తలకు పెన్షన్ ఇప్పించాలని విన్నవించాడు. సాధారణంగా ఇలాంటి విచిత్రమైన కోరిక కోరితే ఎమ్మెల్యేలు కూడా కంగు తింటారు కానీ అటు ఎమ్మెల్యే బండారు శ్రావణి కూడా ఆ కార్యకర్త కోరికను ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని భార్య చనిపోయిన భర్తలకు పెన్షన్ ఇవ్వాలన్న అంశాన్ని ముఖ్యమంత్రిని కోరతాను

## 21న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో నూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు సూచించారు. .. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జీఓవి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## మురుగు కాల్వలను శుభ్రం చేయించండి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూల్ నగరంలోని జోహరాపురంలోని నేతాజీ నగర్ లో మహిళల మరుగుదొడ్ల డ్రైనేజీ కాలువ మురుగును వెంటనే శుభ్రం చేయించాలని కోరుతూ ఐద్వా ఓల్డ్ సిటీ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ కు మహిళలు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పగిలిపోయిన స్లాబ్ ను వాటర్ లీకేజీ కాకుండా రిపేర్ చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి యన్ అలివేలు, జిల్లా కోశాధికారి పిఎస్ సుజాత, ఓల్డ్ సిటీ సెక్రెటరీ బి పద్మ, నగర కమిటీ సభ్యులు అమీనా కమ్రోన్, విజయలక్ష్మి, వేణి, కాలనీవాసులు లక్ష్మి రాధా తదితరులు పాల్గొన్నారు.



## 'ట్రేడ్' బకాయిలను చెల్లించకపోతే దుకాణం సీజ్'

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో ఉన్న వాణిజ్య సముదాయాల దుకాణదారులు తమ ట్రేడ్ లైసెన్స్ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే దుకాణాలను సీజ్ చేస్తామని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు హెచ్చరించారు. శనివారం ఆయన ఖడక్‌పుర, అంబేద్కర్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్స్ మొండి బకాయిల దుకాణదారులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు పన్నులే కీలకమని, వాటిని దుకాణదారులు సకాలంలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. గత నాలుగు రోజులుగా నగర వ్యాప్తంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక బృందాలతో బకాయిలను వసూలు చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో తనిఖీదారులు జిలానీ, మునిస్వామి, హుస్సేన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటిన కోటి మొక్కల యజ్ఞం సంస్థ సభ్యులులి:



మన గళం, డోన్, : ప్రస్తుత సమాజంలో ధనం సంపాదనకై రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టి సారించి చెట్లు నరకడం వలన జీవ మనుగడకు కారణమైన ఆక్సిజన్ తగ్గుదల ప్రభావంతో విపరీతమైన దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నామని భవిష్యత్తులో ఇది మరింత విపరీత ధోరణులకు కారణం అయ్యే అవకాశం లేకపోలేదని కోటి మొక్కల యజ్ఞం సంస్థ సభ్యులు కోటి మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఓ సదుద్దేశంతో డోన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పోలీసు వారు పాల్గొన్నారు, అందరికీ ఉపయోగకరమైన ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఆసక్తి కలవారు 6300678890 నంబర్ ను సంప్రదించవలసిందిగా సభ్యులు కోరారు.




## ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

మనగళం,కర్నూలు కార్పొరేషన్: నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్ఐసి ఎంప్లాయిస్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, వీనస్ కాలనీ, ప్రేమ్ నగర్ ప్రాంతాల పార్కులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి పార్కులో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి పార్కులో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

మనగళం, కర్నూలు కలెక్టరేట్: కూటమి నేతలు ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25న కర్నూలు కలెక్టర్ కార్యాలయం, ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి. గురుశేఖర్, జిల్లా అధ్యక్షుడు సి ముక్కన్న తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ కార్యాలయంలో జిల్లా గౌరవాధ్యక్షుడు సి. హనుమంతు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రజకులపై దాడులు ,దౌర్జన్యాలు, అక్రమ కేసులు విధిగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినా ప్రయోజనం లేదన్నారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటుకు సబ్ కమిటీని ఏర్పాటు చేసి కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. సమావేశంలో జిల్లా ట్రెజరర్ సిహెచ్. శ్రీనివాసులు, సహకార కార్యదర్శి సి .జయమ్మ, రాముడు. ఉపాధ్యక్షుడు ఈరన్న. జిల్లా




కమిటీ సభ్యుడు కోటకొండ సూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి




మనగళం, కర్నూలు సిటీ: ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతిఒక్కరూ నిషేధించాలని, అందులో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ...స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కర్నూల్ నగరంలోని మెడికల్ కాలేజీ యందు వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొదట ప్లాస్టిక్ వాడవద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాల గురించి వైద్య విద్యార్థులకు సమావేశం నిర్వహించి అవగాహన కలిగించారు. వినూత్నంగా మట్టితో తయారు చేసిన టీ కప్పులతో అధ్యాపకులు, విద్యార్థులు టీ తాగారు. నో ప్లాస్టిక్ అంటూ విద్యార్థులు క్యారీ బ్యాగ్ ని వినూత్నంగా అలంకరించి ప్రదర్శించడం జరిగింది. ప్లాస్టిక్ నో యూజ్ అంటూ విద్యార్థులు వినూత్నంగా వేసిన పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ లు, విద్యార్థులు కాలేజ్ ఆవరణలో విరివిరిగా మొక్కలు నాటారు. గైనకాలజీ విభాగం లోనూ నో ప్లాస్టిక్ పొల్యూషన్ అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ సిందియా శుభప్రద ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, ప్రొఫెసర్లు డా. మంజుల భాయ్,నాగ జ్యోతి, వివిధ విభాగాల అసోసియేట్, అసిస్టెంట్, పీజీ, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

మనగళం, కర్నూలు కార్పొరేషన్: కర్నూలును ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కలిసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరపాలక కార్యాలయంలో 'ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన, ప్లాస్టిక్ వ్యర్థాలకు పునరుత్పాదక వస్తువుల అందజేత' కేంద్రాలను కమిషనర్ ప్రారంభించారు. అనంతరం సెల్ఫీ పాయింట్ పరిశీలించి, ఉద్యోగులచే కమిషనర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నేల కాలుష్యంలో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికే కాకుండా మూగజీవాల ప్రాణాలకు సైతం ఎన్నో అనర్థాలను తెచ్చి పెడుతుందని, ఇవి పర్యావరణానికి పెను ఎంతో ముప్పని పేర్కొన్నారు. వీటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగాన్ని ప్రజలు అలవాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించి జూట్ బ్యాగులను వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కమిషనర్ ప్రజలను కోరారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఆర్ఓ జునైద్, కార్పొరేటర్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను పరిష్కరించండి

మనగళం, బనగానపల్లె : ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. శనివారం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కొన్ని వినతులను మంత్రి అక్కడికక్కడే పరిష్కరించారు. మారెమ్మ స్వామి గుడి దగ్గర నుండి సచివాలయానికి, బీసీ కాలనీ వరకు సిమెంట్ రోడ్డు కావాలని, నడవడానికి కూడ వీలులేని పరిస్థితి ఉందని బనగానపల్లె మండలం, టంగుటూరు గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా.. ఈ వర్షాకాలం సీజన్ పూర్తయిన తర్వాత సిమెంట్ రోడ్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది.



- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

## 30 యాక్టు అమలు చేసిన డిఎస్పి శ్రీనివాసులు



మన గళండోన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని డోన్ , ప్యాపిలి, బేతంచెర్ల , బనగానపల్లి మరియు అవుకు మండలాలలో 15.07.2025 నుండి 31.07.2025 వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది అని డోన్ డీఎస్పీ శ్రీ పి. శ్రీనివాస్ గారు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. కావున పైన తెలిపిన మండలాలలో ప్రజలు ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ర్యాలీలు, సభలు, ఊరేగింపులు , బంద్ లు చేయకూడదని తెల్పడమైనది. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# 2029 లో జగన్ 2.0 చూస్తారు.



మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు మండల కేంద్రం లోని వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయం లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యం లో బాబు ష్యూరిటి – మోసం గ్యారంటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన ఏ ఒక్క పథకం అమలు చేయడం లేదని అన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు చేస్తున్న మోసాలు గురించి బాబు ష్యూరిటి – మోసం గ్యారంటీ లపై విస్తృత సమావేశం ఏర్పాటు చేసి వివరించడం జరిగిందన్నారు .ఇప్పటికే బనగానపల్లె,అవుకు మండలాల్లో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. త్వరలోనే మిగతా మండలాలు కొలిమిగుండ్ల,సంజామల కోవెలకుంట్ల,మండలాలు పూర్తి చేసి గ్రామాల వారీగా ఇంటింటికి తిరిగి చంద్రబాబు చేస్తున్న మోసాల గురించి ప్రజలకు తెలియజేస్తమన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్డు బుక్ రాజ్యాంగం అమలు చేస్తూన్న ప్రభుత్వం. ఎవరైనా పథకాలపై ప్రశ్నిస్తే ఇష్టానుసారంగా కేసులు పెట్టడం వైసీపీ కార్యకర్తలు నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై కాటసాని రామిరెడ్డి మండిపడ్డారు.

వైసీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి హింసించి థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తే అవసరమైతే పోలిస్ స్టేషన్లను ముట్టడిస్తామని కార్యకర్తలకు ఆయన భరోసా కల్పించారు . 2029 లో వచ్చేది మన ప్రభుత్వమే మన ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుందని కాటసాని రామిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి రామన్న ,నర్సిరెడ్డి సాయినాథ్ రెడ్డి, పేరా వెంకట సుబ్బారెడ్డి, తల్లం సుబ్రమణ్యం, ముక్కామల పుల్లారెడ్డి, వాయునందన్ గౌడ్ ,గోపవరం గోపాల్ రెడ్డి ,మంచాల నాయక్ రెడ్డి ,వల్లపురెడ్డి రామిరెడ్డి ,కునుకుంట పురుషోత్తం ,అయ్యప్ప రెడ్డి ,రవి కుమార్ ,సుంకేసుల నాగేశ్వర్ రెడ్డి, క్రైప చిన్న తులసి రెడ్డి,వేములపాడు సురేష్, భాస్కర్ ,చౌడయ్య , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి.



మన గళం కోవెలకుంట్ల : నంద్యాల జిల్లా కోవెలకుంట్ల పట్టణ శివారులోని కోవెలకుంట్ల – బనగానపల్లె రహదారిలోని లారీనీ క్రాస్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ తో సహా లారీ క్రింద పడి ధరణి (22) అనే యువకుడు మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు . మృతుడు ధరణి కోవెలకుంట్ల లో వందేమార్ట్ షాపింగ్ లో పనిచేస్తున్న ట్లు గుర్తించారు. ధరణి మృతదేహాన్ని కోయిలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినారు.

# ఆత్మకూరులో పసుపు వర్ణ కప్పలు

మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో పసుపు వర్ణ కప్పలు దర్శనమిచ్చాయి. వీటిని 'ఇండియన్ బుల్ ఫ్రాగ్స్' అని పిలుస్తారు. సాధారణంగా వర్షా కాలం తొలకరి సమయంలో మగకప్పలు ఏడాదికి ఒకసారి పునరుత్పత్తి కాలంలో పసుపు వర్ణంలోకి రూపాంతరం చెందుతాయి. ఆడకప్పలను ఆకర్షించేందుకు మగకప్పలు పసుపు రంగును సంతరించుకుంటాయి. వీటి గాండ్రింపు అరుపులు బీకరంగా ఉంటుంది. అయితే ఆత్మకూరు పట్టణ శివారులోని వర్షపు నీటికుంటలో ఒకేచోట వందల సంఖ్యలో పసుపు పర్ణ కప్పలు కనిపించడం ఆశ్చర్యం కలిగించే అంశం. పట్టణ వాసులు పసుపు వర్ణ కప్పలను వీక్షించేందుకు ఆసక్తి చూపారు. ఆ ప్రాంతం పసుపు వర్ణ కప్పల అరుపులతో మార్మోగిపోతుంది.



# దోమల పెంట గ్రామం ఇక బ్రహ్మగిరి




– సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మనగలం : శ్రీశైలం లెఫ్ట్ : బ్రహ్మగిరి (దోమలపెంట), శ్రీశైలం పరిసర ప్రాంతంలో ఉన్న కొండలకు పూర్వం బ్రహ్మగిరి, కృష్ణగిరి గా శ్రీశైలం చరిత్రలో ఉన్నపటికీ 1963లో శ్రీశై లం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దోమల వెంట, ఈగలపెంట గ్రామాలుగా పిలువబడ్డా యని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం దోమలపెంటలో ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం దోమలపెంటను బ్రహ్మగిరి, ఈగలపెంటను కృష్ణగిరిగా ప్రభుత్వం అధికా రికంగా మార్పు చేసిందన్నారు. దోమలపెంట, ఈగలపెంట గ్రామాలతో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో బోర్డులపై పేర్లు మార్పు చేయాలని ఇప్పటికే కలెక్టర్ నుంచి ఆ దేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తాను కూడా అ న్ని శాఖల అధికారులకు ఆదేశించానన్నారు. బ్రహ్మగిరిలో మహిళా సంఘాల సభ్యులతో స మావేశం అయ్యారు. బ్రహ్మగిరి, కృష్ణగిరి, పా తాళగంగ గ్రామాల్లో ఉన్న మహిళలు ఆర్థికం గా ఎదిగేందుకు ప్రభుత్వపరంగా పెట్రోల్ బంక్, సూపర్ మార్కెట్, జూట్ బ్యాగుల త యారీ, స్వగృహ వంటల తయారీ వంటి అవ కాశాలు కల్పించి మహిళా సంఘాల ఆధ్వర్యం లో నడిపించే విధంగా చర్యలు తీసుకుంటా

' బ్రహ్మగిరిగా దోమలపెంట, కృష్ణగిరిగా ఈగల పెంట

' అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మన్నారు. అంతేకాకుండా బ్రహ్మగిరి, కృష్ణగిరి గ్రామాలను పర్యాటకంగా అభివృద్ధి చేసి యు వతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో నిర్మించిన క్వార్టర్ను నిరుపేదలకు క్రమబద్ధీకరిస్తామ న్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కొనుగో లు చేసే వారి నుంచి స్థలాలను తిరిగి ఇరిగేష న్ శాఖకు అప్పగిస్తామన్నారు. శ్రీశైలం నుంచి బ్రహ్మగిరి వరకు గతంలో నడిచిన ఆత్మకూర్ డిపో బస్సును తిరిగి పునరుద్ధరించేటట్లు శ్రీశై లం ఎమ్మెల్యేతో మాట్లాడామని, అందుకు వా రు సానుకూలంగా స్పందించారని ఎమ్మెలే వే ర్కొన్నారు కార్యక్రమంలో అమ్రాబాద్ మాజీ జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ, ఎంపీ డీవో లింగయ్య, ఐకేపీ ఏపీఎం నిరంజన్, మా జీ సర్పంచ్ చత్రునాయక్, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున్, పూరి శ్రీనువాసులు, నాయకులు హరినా రాయణగౌడ్, మొయిజొద్దీన్ సిరాజ్, రసూల్, గురవయ్య, మహిళా సంఘాల స భ్యులు పాల్గొన్నారు.

# నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

మనగళం, కర్నూలు: నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నీటి సంఘం చైర్మన్ కాగుల శంకర్ యాదవ్ స్వయంగా కలిసి శివానందరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వారి అనుచరులు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజం కోసం సమయం కేటాయిద్దాం



మనగళం, కల్లూరు: నగర పౌరుడిగా సమాజ శ్రేయస్సు, భావి తరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా 21వ వార్డులోని భాష్యం స్కూల్లో విద్యార్థులకు 'పర్యావరణ పరిరక్షణ' అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుండే సమాజం కోసం కృషి చేస్తేనే భవిష్యత్తు ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా భావించాలని, మానవాళి మనుగడకు, మూగజీవాల ప్రాణులకు ముప్పు కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారుడు హుస్సేన్, తదితరులు, పాల్గొన్నారు.

# 117 వ అంత్యక్రియ నిర్వహించిన ద్రోణాచలం సేవాసమితి:



మన గళం, డోన్, : డోన్ నుండి విజయవాడ కు వెళ్లే అమరావతి ట్రైన్ లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు ట్రైన్ లో నుండి బేతంచెర్ల సమీపంలో పడిపోయిన బీహార్ కు చెందిన ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని రైల్వే జి ఆర్పీ పోలీసులు పోస్ట్ మార్టం నిర్వహించి అతని అంత్యక్రియలు చేయండి అని ద్రోణాచలం సేవాసమితి వారికి కోరగా చనిపోయిన వ్యక్తి ని హిందూ సాంప్రదాయ పద్ధతిలో హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి అయిన ఖర్చు మొత్తం వై.సి.పి నాయకులు మల్యాల శ్రీనివాస రెడ్డి భరించారు . ఈ పుణ్య కార్యక్రమములో ద్రోణాచలం సేవా సైనికులు షాదిఖాన రాజా,గురుస్వామి తాహెర్ బాష, మరియు రైల్వే జి ఆర్పీ పోలీసులు పోలీసులు,మధు సుధాకర్, రాజశేఖర్ లు పాల్గొన్నారు .



# డోన్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం:




మన గళం, డోన్, : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం డోన్ మున్సిపల్ కార్యాలయం మరియు గర్ల్స్ హైస్కూల్ ల నందు ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరి కిషన్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయాల సిబ్బంది, గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.



# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

– పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలి – రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్

మనగళం, నంద్యాల: నంద్యాలను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో "స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలన"కార్యక్రమంలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో దాదాపు 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారని, వీరందరూ సమన్వయంతో పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టి నివారించాలన్నారు. బ్రాందీ షాపులు, హొటల్ల దగ్గర డిస్పోజబుల్ గ్లాసులు వేసి ఆ ప్రాంతాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని, వీటిపై పోలీస్, మున్సిపల్ యంత్రాంగం దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంపొందించడంతోపాటు డ్రైనేజీ కాలువలు, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ తోపుడు బండ్లు పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ తోపుడుబండ్లపై కుళ్ళిపోయిన తినుబండారాలు విక్రయిస్తుంటారని వీటిపై ఫుడ్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ....ఈ ఏడాది మొదటి నెల జనవరి నుంచి స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లు డిస్పోజబుల్ గ్లాసులు పూర్తిగా నివారించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్లాస్టిక్ వాడకూడదని చెప్పుతున్నప్పటికీ ఇంకా వాటిని వినియోగించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# హలో విద్యార్థి చలో విజయవాడ



మనగళం, నంద్యాల: రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 25 న విజయవాడలో ధర్నా చౌక్ జరగబోయే మహాధర్నా జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు షైక్.షాహీద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నంద్యాల పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం నంద్యాల పట్టణ నాయకులు ధను, వినయ్, హరి, కిరణ్, వంశీ, నాయక్, వసీం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

మతరాజ్య భావన ఒక మానసిక దౌర్బల్యం

'భావజాల మార్పుతోనే హిందూరాజ్య స్థాపన' శీర్షికతో జూల్కె 11న దోర్బల బాలశేఖరశర్మ రాసిన అంశాలు దేశంలో విద్వేష ప్రచారానికి జనాలు ఎంతగా లోన్కెంది వెల్లడిస్తున్నాయి. గత చరిత్రను చూసినపుడు భారత ఉపఖండంలో వివిధ మతాలను అవలంబించిన రాజులు ఉన్నారు తప్ప మత రాజ్యాలు ఉన్నట్లు చరిత్ర లేదు. కొన్ని దేశాల్లో ఉన్న ఇస్లామిక్, క్రైస్తవ, బౌద్ధ మతాలను అధికారికంగా ప్రకటించటాన్ని చూసి భారత్‌లో హిందూ రాజ్య స్థాపన చేయాలని కొందరు విదేశీ భావజాలాన్ని కాపీకొట్టి (ఆర్‌ఎస్‌ఎస్ వారు వేసుకొన్న నిక్కర్లు, ఇప్పటి పాంట్లు కూడా విదేశీ కాపీ తప్ప మన వస్త్రధారణ కాదు), గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే 101వ సారి నిజంగా మారుతుందట. హిందూ, ముస్లిం, క్రైస్తవం, సిక్కు ఎవరైనా తమ మత రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారంటే దురహంకారవాదపు ప్రతికూల ప్రభావంతో తలెత్తే ఒక మానసిక దౌర్బల్యానికి చిహ్నం తప్ప మరొకటి కాదు. అది మతానికే పరిమితం కాదు, చివరకు కులాల రాజ్యాలు ఏర్పాటు జరగాలన్న దిగజారుడుకూ దారితీస్తుంది. సోషలిజం అన్నది భారతీయ ఆర్థిక ఆలోచన కాదని అసోం సీఎం హిమంత బిశ్వశర్మ వాదించినట్లు రచయిత పేర్కొన్నారు. ఇదొక అర్థం లేని వాదన. ఒక్కో దేశానికి ఒక్కో ఆర్థిక ఆలోచన ఉండదు. ప్రపంచమంతా ఒక కుగ్రామం అని చెబుతున్న రోజుల్లో ఇలాంటి కబుర్లు చెప్పటం జనాలను మభ్యపెట్టే అతితెలివి తప్ప మరొకటి కాదు. పొలంలో పని చేసేవాడు ఎక్కడ్కెనా వ్యవసాయ కార్మికుడే, అలాగే అమెరికాలో అయినా అనకాపల్లిలో అయినా ఫ్యాక్టరీ పనివాడు పారిశ్రామిక కార్మికుడే. పెట్టుబడి, లాభాలు తప్ప మరొక గీటురాయి ఉండదు. సోషలిజం కూడా అలాంటిదే. భారతదేశం ఎల్లపుడూ సర్వోదయ, అంత్యోదయ సూత్రాలను అవలంబించిందని కూడా అసోం సీఎం చెప్పారట. సర్వేజనా సుఖినో భవంతు అని సోషలిస్టు భావన కంటే ముందే చెప్పారు. అయినా దానిలో అందరికీ మంచి జరిగితే అంత్యోదయ, అత్యల్ప వర్గాలు ఎందుకున్నట్లు! బ్రిటిష్ వారి హయాంలో కూడా లేని ఆర్థిక అంతరాలు ఎందుకు పెరుగుతున్నట్లు! లౌకికవాదం దారి తప్పిందట, దాని వలన హిందూ ధర్మానికీ, సమాజానికీ హాని కలుగుతున్నందున దేశాన్ని పూర్తి స్థాయి హైందవ దేశంగా పునరుద్ధరించటం గురించి ఆలోచించాలట. లౌకికవాదం దారితప్పితే గాడిలో పెట్టమని అడగాల్సింది పోయి మతరాజ్యాన్ని ఏర్పాటు చేయాలనటం ఏమిటి? అది కూడా పునరుద్ధరించాలనటం హిమాలయమంత అవాస్తవాన్ని మెదళ్లలోకి ఎక్కించే యత్నం తప్ప మరొకటి కాదు. "భారతదేశంలోకి స్థానభ్రంశం చెందిన ముస్లిం జనాభాకు వక్ఫ్ బోర్డును ప్రసాదించారు. ప్రతిగా స్థానభ్రంశం చెందిన హిందువులకు మాత్రం రిక్తహస్తం చూపించారు. పాకిస్థాన్‌లో ప్రతిదీ వదులుకున్న హిందువులకు శూన్యమే మిగిలింది" అని వ్యాసకర్త అనటానికి ఆధారాలు ఏమిటన్నది ప్రశ్న. రాష్ట్రాల వారీగా దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు ఎన్ని భూములు ఉన్నాయో, ఎన్ని ఆస్తులు ఉన్నాయో ఎవరైనా చెబుతున్నారా? వక్ఫ్‌బోర్డుకు భారత్‌లో దానం చేసిన ఆస్తుల నిర్వహణ బాధ్యత ఇచ్చారు తప్ప అదనంగా ఇచ్చిందేమీ లేదు. ప్రభుత్వం వెల్లడించిన సమాచారం ప్రకారం దేశంలో 8.7లక్షల ఆస్తులు 9.4లక్షల ఎకరాల భూములు ఉన్నాయి, వాటి విలువ రూ.1.2లక్షల కోట్లు. దాన్ని ఒక సంస్థగా చూసి భారతీయ రైల్వేలు, మిలిటరీ తరువాత పెద్దది అని చెబుతున్నారు. దేశంలో దేవాదాయ ధర్మాదాయ ఆస్తుల మొత్తం విలువ ఎంత ఉందో కేంద్ర ప్రభుత్వం క్రోడీకరించి చెప్పిందా? దాని దగ్గర ఉండవచ్చు గానీ ఎక్కడా బయటికి వెల్లడించలేదు. కేంద్ర ప్రభుత్వ ఎన్‌ఎస్‌ఎస్‌ఓ సేకరించిన సమాచారం ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ.3.02లక్షల కోట్లు. మన దేశం నుంచి వెళ్లిపోయినవారి ఇక్కడి ఆస్తులను పాకిస్థాన్ వెళ్లినవారికి ఇవ్వలేదు కదా! ఉదాహరణకు హైదరాబాద్ నుంచి పాక్ వెళ్లిన వారి ఇండ్లు, పొలాలను అనేక మంది తరువాత ఆక్రమించి అన్యాక్రాంతం చేసుకున్నారు. వారిలో ముస్లింలు, హిందువులు అందరూ ఉన్నారు. ఇప్పటికీ ఆ వివాదాలు నడుస్తూనే ఉన్నాయి.

ఇన్ని దశాబ్దాల అనంతరం కూడా భారతదేశంలో హిందువుల పరిస్థితి మెరుగుపడలేదట. ఇది ఒక మానసిక దాడి, గాలి పోగేయటం తప్ప మరొకటి కాదు. పాకిస్థాన్‌లో ముస్లింలు ఎలా బాగుపడ్డారో రచయిత చెప్పి ఉంటే అర్థం ఉండేది. ఒకవైపు "మతరాజ్యంగా మారిన పాకిస్థాన్ దుస్థితి ఎలా ఉందో చూడండి, మన దేశం ఎలా ముందుకు పోయిందో చూడండి" అంటూ కాషాయదళాలు ప్రచారం చేయటం చూస్తున్నాం. మనదేశాన్ని కూడా మతరాజ్యంగా మార్చటం అంటే మరో పాకిస్థాన్‌గా మార్చాలనేనా? అసలు హిందూరాజ్యం అంటే ఏమిటో, దాని రూపురేఖలు ఎలా ఉంటాయో ఎవరైనా చెప్పగలరా? సామాన్యులకు పట్టింపు లేదు గానీ అసలు సిసలు నిలువుబొట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకొనేవారు అడ్డబొట్ల ఆలయాల గడప తొక్కరన్న పచ్చినిజం ఎంత మందికి తెలుసు? అలాంటప్పుడు ఎవరి భావనలకు అనుగుణంగా మతరాజ్యాన్ని ఏర్పాటు చేస్తారు? దాన్ని రెండవవారు అంగీకరిస్తారా? అలాంటి రాజ్యంలో ఇతర మతాలవారి పరిస్థితి ఎలా ఉంటుంది. హిందువులు మెజారిటీగా ఉన్నప్పటికీ దురవస్థలో ఉన్నారని పదే పదే చెప్పటం గోబెల్స్ ప్రచారం, అందరూ అదే స్థితిలో ఉన్నారు. అన్ని మానవాభివృద్ధి సూచికల్లోను మనం ప్రపంచంలో ఎంత దిగువ స్థానాల్లో ఉన్నామో తెలిసిందే. దేశంలో హిందూ ద్వేష భావం ఉందని చెప్పటం ఒక మైండ్ గేమ్. జనాన్ని తప్పుదారి పట్టించే ఎత్తుగడ. మెజారిటీ వాదం చాలా ప్రమాదకరమైనదని ప్రపంచ అనుభవం చెబుతున్నది.

## 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం..మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

మన గళం కోవెలకుంట్ల : 2047 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శనివారం అన్నారు. కోవెలకుంట్లలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవెలకుంట్ల గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ వ్యతిరేకంగా తీర్మానం చేశాము కావున నెల రోజుల సమయం ఇస్తున్నాం ఈ నెలలోపు షాప్ యజమానులు ప్లాస్టిక్ ను నిషేధించాలని వాటికి ప్రత్యాయంగా కాగితపు ప్లేట్లు, గ్లాసులు ,కాటన్ బ్యాగులు అలవాటు చేసుకోవాలని తెలిపారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పచ్చదనంగా పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆక్సిజన్ అందుతుందని, ఇప్పటికీ కొన్ని గ్రామాలలో చెత్త తెచ్చి కాలువలో వేయడం జరుగుతుంది అలా వేయడం ద్వారా అనారోగ్యాని కోరుకున్న వారు అవుతామని , ప్రతి ఇంటిలో తడి చెత్త పొడి చెత్త వేరుచేసి చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి అన్నారు.




## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు



మనగళం, కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం 19, 20, 21వ వార్డుల్లో రూ.1.42 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఎన్‌క్యాప్ నిధులతో 19వ వార్డులో రూ.10 లక్షలతో మారుతి నగర్ పార్కు అభివృద్ధికి, 20వ వార్డులో రూ.35 లక్షలతో దామోదరం సంజీవయ్య కూడలి నుండి కేంద్రీయ విశ్వవిద్యాలయం వరకు ఇరువైపులా బండ్‌పై రహదారి నిర్మాణం, 21వ వార్డులో రూ.15 లక్షలతో కిసాన్ నగర్ పార్కులో పచ్చదనం పెంపు పనులకు భూమి పూజ చేశారు. అదేవిధంగా సాధారణ నిధులతో 21వ వార్డులో రూ.49.90 లక్షలతో నంద్యాల రోడ్డు నుండి దిన్నేదేవరపాడు రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి, 20, 21వ వార్డుల్లో శ్రీలక్ష్మి నగర్ నందు రూ.32 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈలు నరేష్, గిరిరాజ్, ఏఈ జనార్ధన్, ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

## గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

మనగళం, నంద్యాల: గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ తనిఖీ చేశారు. అదేవిధంగా గోపవరం చెంచు కాలనీలో సంచార చికిత్స కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సంచార చికిత్స కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు పరచాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆంధ్ర %-%స్వర్ణాంధ్ర కార్యక్రమములో భాగంగా గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాల్లో పిచ్చి మొక్కలను అధికారులు, సిబ్బందితో కలసి తొలగించారు.



## ప్రతి కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

మనగళం, నంద్యాల: ప్రతి కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సిబ్బందిని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. శనివారం సాయంత్ర కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది కలిసి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్ లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.



## పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటాం

**– అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌ను సందర్శించిన మంత్రి**

మనగళం, ప్రత్యేక ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (ఏపీఎస్ఈజెడ్)లో మంత్రి టీజీ భరత్ పర్యటించారు. ముందుగా అచ్యుతాపురంలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో, అనకాపల్లి జోన్ లో ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్, ఏ. ఎమ్. ఎన్ ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సమీక్షించారు. అచ్యుతాపురం సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి ఆరా తీశారు. ఏం ఎస్ ఎం ఈ పార్కుల అభివృద్ధి, ఇటీవల ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, సదరు ప్రాజెక్ట్ ల అమలు గురించి మంత్రి టీజీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుండి కోరుతున్న ఉపశమనములు, స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. అనంతరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏ.ఈ. టి.ఎల్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ అచ్యుతాపురం సెజ్ లోని పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్పీడ్ ఆఫ్




డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ వర్క్స్ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తో ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి టీజీ గుర్తు చేశారు.

# నేను ఎక్కడికీ వెళ్ల... డోన్‌లోనే ఉంటా!

మనగళం, డోన్: నంద్యాల జిల్లాలో డోన్ మండల సర్వేయర్ జగదీష్ చుట్టూ ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న అభియోగాలు, బదిలీ ఉత్తర్వులు ఉలిక్కిపడే అంశాలుగా మారాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయం జారీ చేసిన డిప్యూటేషన్ ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నా... "నేను ఎక్కడికీ వెళ్ల... ఇక్కడే(డోన్‌లో) ఉంటా!" అన్నట్లు వ్యవహరిస్తున్న జగదీష్ ధోరణి చాలా మంది అధికారులను, ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. డోన్ లో తీవ్ర చర్చగా మారింది. ఈ చిరుద్యోగి ధీమా ఏమిటని కొందరు అధికారులు, ప్రజలు సైతం బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. సర్వేయర్ వెనుక ఉన్న శక్తి ఎవరు? ప్రజల్లో ఇదే ప్రశ్న మిగిలిపోతోంది. వాస్తవానికి ఈ సర్వేయర్ పై మొదటి నుంచి ఆరోపణలు పెద్దఎత్తున ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో డిప్యూటేషన్‌పై డోన్‌కు వచ్చిన జగదీష్ తన చేతి వాటాన్ని ప్రదర్శించారు. అప్పట్లో ప్రభుత్వ భూముల్ని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు కట్టబెట్టి భారీగా లబ్ధి పొందినట్లు ఆరోపణలు కోకొల్లలు. గత తహసీల్దార్ తోనూ ఈసర్వేయర్ భేరసారాలు జరిపారనే విమర్శలు లేకపోలేదు. అయితే కూటమి ప్రభుత్వంలోనూ బదిలీ కాకపోవడం ప్రతిఒక్కరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ప్రస్తుత ప్రజాప్రతినిధులకు జైకొట్టినందునే బదిలీ కావడంలేదంటున్నారు కొందరు అధికారులు సైతం.

**బదిలీ ఉత్తర్వులు ఉన్నా... పట్టించుకోని జగదీష్?**

జిల్లా కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన తాజా డిప్యూటేషన్ జాబితా ప్రకారం డోన్ మండల సర్వేయర్ జగదీష్‌ను ఆళ్లగడ్డ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు. అదే సమయంలో, నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గీత గాయత్రిని డోన్ మండలానికి మండల సర్వేయర్‌గా నియమించారు. అయినప్పటికీ జగదీష్ మాత్రం బదిలీని పట్టించుకోకుండా డోన్‌లోనే విధులు కొనసాగిస్తుండడం చర్చనీయాంశంగా మారింది.



- ఓ చిరుద్యోగి సర్వేయర్ ధీమా
- బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు జారీ అయినా లెక్కచేయని వైనం
- ఇంతకి సర్వేయర్ వెనకున్నది ఎవరు !

**ప్రభుత్వ భూముల కబ్జా %-% ప్రజల గుండెల్లో మంట**


పలువురు రైతులు, సామాన్యులు తమ భూములను జగదీష్ ఇతరుల పేర్లకు మార్చినట్లు ఆరోపిస్తున్నారు. "ఫ్రీ సర్వే" పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, ప్రభుత్వ జీతం తీసుకుంటూనే రెండో ఆదాయ మార్గంగా ఈ అక్రమ మార్గాన్ని ఎంచుకున్నట్లు వాపోతున్నారు.

**వీఆర్వో అండతో ధైర్యంగా వ్యవహరిస్తున్నాడా?**

ఇవన్నీ సాధ్యపడేందుకు జిల్లా స్థాయిలో జగదీష్ కు అండగా ఉన్న అధికారి ఎవరు? అనే ప్రశ్నపై ఇప్పుడు జనాల్లో పెద్ద చర్చే నడుస్తోంది. ఒక ప్రముఖ వీఆర్వో పేరు ఈ వ్యవహారంలో వినిపిస్తూ ఉండటం మరింత సంచలనానికి దారి తీస్తోంది. ప్రజాప్రతినిధుల అండ కూడా ఉన్నట్లు తెలుస్తుంది.

**కలెక్టర్ ఆర్డర్ ఎందుకు అమలవ్వడం లేదు?**

కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ, డోన్ మండల సర్వేయర్ బదిలీపై అధికారులు మౌనంగా ఉండటం, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నిజంగా ఆశ్చర్యకరం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రెవిన్యూ శాఖను అవినీతిపరంగా మార్చాలన్న లక్ష్యానికి ఇది ఎదురుదెబ్బ కాదా. సామాన్య రైతులు జగదీష్‌పై పలు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు రాష్ట్ర స్థాయి అధికారులు గానీ, జిల్లా కలెక్టర్ గానీ ఆయనపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం ఆవేదనకరం. రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతున్న "స్వచ్ఛమైన పాలన %-% అవినీతి రహిత రెవిన్యూ శాఖ" స్ఫూర్తికి భిన్నంగా, డోన్ మండలంలో జగన్ యుగానికి సంబంధించిన అధికారుల హవా ఇంకా కొనసాగుతుందా? జగదీష్ లాంటి అధికారులు పాలన పరంగా అధికార యంత్రాంగానికి నష్టమే కాక, ప్రజల విశ్వాసాన్ని కూడా కోల్పేడుతున్నారని సామాన్యులు వాపోతున్నారు.



Proceedings of the Joint Collector & Addl. Dist. Magistrate, Nandyal
Present: Sri C.Vishnu Charan, I.A.S.,
*****

L.Dis A1/300/2025 Dated:09.07.2025

Sub:- Esst., - Deputation of Certain Surveyors/ Special Surveyors/ Deputy Surveyors of Nandyal Dist. to the Mandals for Re-Survey, PGRS and all other related survey works – Orders – Issued.

Ref:- 1. Rc.A1/251/2025, dt. 28.06.2025 of the Tahsildar, Bandi Atmakur
2. Rc.C.131/2025, dt. 02.07.2025 of the Tahsildar, Jupadu Banglow.
*****

O R D E R:-

In view of the references of the Tahsildars and in view of ongoing Resurvey program in Nandyal Dist. the following Surveyors and Deputy Surveyors are hereby deputed to the mandals as noted in the col. no. 4 against their names on administration grounds for Re-Survey, PGRS Grievances and all other Survey related works with immediate effect until further orders.


| Sl. No | Name of the Surveyor | Place of working | Deputed to |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | Sri G.Naga Prasad, TF Surveyor | TF Surveyor working on deputation at O/o the Tahsildar, Dornipadu Mandal | O/o the Tahsildar, Bandi Atmakur Mandal |
| 2 | Sri S.Jagadeesh, MLSO | O/o the Tahsildar, Dhone | O/o the Tahsildar, Allagadda Mandal |
| 3 | Sri S.Durga Jeelani, Special Surveyor | O/o the SDC, LA, SRBC, Nandyal | O/o the Tahsildar, Dornipadu |
| 4 | Smt H.K.Geetha Gayathri, TF Surveyor | O/o the DSLRO, Nandyal | O/o the Tahsildar, Dhone Mandal |
| 5 | Smt A.Saritha, TF Surveyor | O/o the DSLRO, Nandyal and working on deputation at Kolimigundla Mandal | O/o the Tahsildar, Mahanandi |
| 6 | Sri G.Damodar, Special Surveyor | O/o the SDC, LA, SRBC, Nandyal | O/o the Tahsildar, Kolimigundla |
| 7 | Smt S.Shaheena Parveen, MDS | O/o the Tahsildar, Bandi Atmakur Mandal (On leave) | O/o the Tahsildar, Pagidyala (after expiry of leave) |

## జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా?




మనగళం, ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

## వీరికి సంజీవని ఈ పండు..



మనగళం, రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది. మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## గోళ్లకు కూడా మసాజ్ అవసరమే..



మనగళం, ఈమధ్య కాలంలో గోళ్లు పెంచడం ఫ్యాషన్ గా మారిపోయింది. ఒకప్పుడు అమ్మాయిలు మాత్రమే గోళ్లు పెంచే వారు. వాటికి నెయిల్ పాలిష్, ప్రత్యేక రంగులతో అలంకరించే వారు. కానీ ఇప్పుడు పురుషులు కూడా స్త్రీలకు సమానంగా గోళ్లు పెంచుతున్నారు. అయితే గోళ్లకు కూడా మసాజ్ చేయడం అవసరం అంటున్నారు వైద్య నిపుణులు. గోళ్లు పెంచే క్రమంలో కొన్ని పనులకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. పైగా గోళ్లు పెరిగేందుకు కొన్ని ప్రత్యేకమైన లేపనాలు కూడా వాడాలని సూచిస్తున్నారు. చేతికి ఉన్న గోళ్లు పెరగాలంటే వాటిని ఎక్కువగా నీటిలో తడవనీయకూడదు. ఎప్పటికప్పుడు చేతిని పొడిగా ఉంచేకోవాలి. గోళ్లలో తేమ లేకుండా, మట్టి లేకుండా శుభ్రపరుచుకోవాలి. క్రమంగా ఒక షేప్ లో కత్తిరిస్తూ ఉండటం వల్ల సరిగా పెరుగుతాయి. అలాగే గోళ్లు పెరగేందుకు మాయిశ్చరైజర్ లాంటి లోషన్లు ప్రతి రోజు పూస్తూ ఉండాలని చెబుతున్నారు డాక్టర్లు. అప్పుడే అవి మృదువుగా, బలంగా పెరుతాయని సూచిస్తున్నారు. అలాగే బాగా గోళ్లను పెంచిన వారు బిగుతుగా ఉన్న డబ్బాల మూతలు తీయడానికి గోళ్లను ఉపయోగించకూడదు. ఇలా చేయడం వల్ల ఒత్తిడికి గురై గోళ్లు విరిగిపోయే ప్రమాదం ఉంది. లేదా పూర్తిగా గోరు ఊడిపోయి తీవ్రమైన రక్తస్రావం జరిగి ఇబ్బందులు ఎదుర్కొంటారు. వాటిని పెంచేటప్పుడు నిర్వహణ కూడా ప్రధానం అని చెబుతున్నారు.

## ఈ జ్యూసుతో బీపీని కంట్రోల్ చేయవచ్చు




మనగళం, మనలో చాలా మంది రక్తపోటు సమస్యతో బాధ పడుతున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్.. ఈ వ్యాధులన్నీ, ఒక్కసారి వస్తే.. జీవితాంతం వారిని ఇబ్బంది పెడతాయి. సరైన పోషకాహారం ద్వారా మనం వాటిని నియంత్రించాలి. రక్తపోటు మరింత పెరగకుండా నిరోధించే ఈ జ్యూస్ లను తీసుకోవాలి. అవేంటో ఇక్కడ చూద్దాం.. రోజూ 250 మి.లీ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకుంటే అధిక రక్తపోటు సమస్యను క్రమంగా తగ్గించుకోవచ్చు. కొన్ని నివేదికలు ప్రతిరోజూ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నాయి. వీటిలో నైట్రిక్ ఆక్సైడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో కలిసిపోయి రక్తపోటును తగ్గిస్తుంది. ఇతర పండ్ల రసాలతో కలిపినప్పుడు, బీట్‌రూట్ జ్యూస్ హైడ్రేటింగ్ డ్రింక్‌గా మారుతుంది. రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్ ని కలవాల్సిన అవసరం లేదని చాలా మంది అంటున్నారు. కాబట్టి, మీ రక్తపోటు సమస్యను తగ్గిస్తుంది. యాపిల్ జ్యూస్‌లో పాలీఫెనాల్స్ , ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఫ్లేవనాయిడ్స్ రక్తనాళాలను సడలిస్తాయి. యాపిల్స్‌లోని పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

## నోటి బ్యాక్టీరియాతో పెద్ద పేగు క్యాన్సర్

మనగళం, పెద్ద పేగు క్యాన్సర్‌కు అసలు కారణం నోటిలోని బ్యాక్టీరియానే అని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పటికే నోటి శుభ్రత విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, లేకపోతే ఇది అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని వైద్యులు హెచ్చరించారు. కాగా నోటిని శుభ్రంగా ఉంచుకోకపోతే, నోట్లో బ్యాక్టీరియా ఫామ్ అయ్యి, పెద్ద పేగు క్యాన్సర్ తయారవుతుందంట. అమెరికాలోని ఫ్రెడ్ హచ్ క్యాన్సర్ సెంటర్ పరిశోధకులు చేసి అధ్యయనంలో నోటి శుభ్రత పాటించని వారిలో పెద్ద పేగు క్యాన్సర్ ఉన్నట్లు, వారి కణితుల్లో నోటి బ్యాక్టీరియా ఉన్నట్లు వారు గుర్తించినట్లు తెలిపారు. అంతే కాకుండా సూక్ష్మజీవి నోటి నుంచి గట్?లోకి ఎలా వెళ్తోంది, ఇది క్యాన్సర్ పెరుగుదలకు ఎలా కారణమవుతుందనే విషయాలను వారు కనుగొన్నారు. ఇక నోటి బ్యాకీరియా లేని వారితో పోలిస్తే ఉన్న వారిలో రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉన్నట్లు, ఇది వారి గట్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వారు పేర్కొన్నారు. అందువలన క్యాన్సర్‌కు చెక్ పెట్టాలంటే నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని చెబుతున్నారు వైద్యులు. ఇక ఇండియాలో ఈ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నట్లు వారు తెలిపారు. ఈ పెద్ద పేగు క్యాన్సర్? ఇండియాలోని ఉన్న మొదటి పది క్యాన్సర్‌లలో ఇదొక్కటి అంట. ఇక దీని గురించి అంతగా భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, దీనికి అనేక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి, స్క్రీనింగ్ పద్ధతులు ద్వారా సమస్యను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అంటున్నారు వైద్యులు.



## ప్లాస్టిక్ నుంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**- జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే**

మనగళం, గూడూరు: ప్లాస్టిక్ నుండి భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దామని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండల కేంద్రంలో అంపయ్య సర్కిల్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించిన "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" ర్యాలీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఆ దిశగా ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. మనం వాడి పడేసిన ప్లాస్టిక్ మన అందరికన్నా చాలా ఎక్కువ కాలం ఈ భూమిలో బ్రతుకుతుందని, దీంతో భూమి కలుషితమవుతుందని, పంటలు కూడా సరిగ్గా పండని రోజులు కూడా రావచ్చునన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రస్తుతం కాన్సర్ హాస్పిటల్ లు వెలిశాయని, మన చుట్టూ ఇంతమంది క్యాన్సర్ బారిన పడిన వ్యక్తులు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలో మార్పులు, కలుషితమైన ఆహారం తీసుకోవడం ఇందుకు కారణం అన్నారు.

ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ తయారు చేసిన వారిని ప్రిన్సిపల్ సెక్రెటరీ అభినందించారు. జిల్లా కలెక్టర్ పి .రంజిత్ బాషా మాట్లాడుతూ జనవరి నుండి దాదాపుగా 7 నెలలుగా ప్రతి మూడవ శనివారం ను స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం పేరిట వివిధ రకాల కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేస్తున్నామన్నారు. ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ , జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ప్రజలతో చేయించారు. కార్యక్రమంలో డీపీఓ భాస్కర్, కోడుమూరు తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ రాముడు తదితరులు పాల్గొన్నారు.



## రిలయన్స్ నికర లాభంలో భారీ వృద్ధి

మనగళం, ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (2024-25)లోనే నికర లాభంలో భారీ వృద్ధి నమోదు చేసింది. ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో రూ.26,994 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభంలో 78.3 శాతం వృద్ధి నమోదైంది. ఒక త్రైమాసికంలో ఈ స్థాయిలో లాభాన్ని నమోదు చేయడం రిలయన్స్ చరిత్రలో ఇదే మొదటిసారి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రిలయన్స్ నికర లాభం రూ.15,138 కోట్లుగా ఉంది. గడిచిన త్రైమాసికం (జనవరి - మార్చి)లో రూ.19,407 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అప్పటితో పోల్చినా నికర లాభం 39 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. రిలయన్స్‌కు చెందిన వినియోగదారుల వ్యాపార విభాగాలైన రిటైల్, టెలికాం వ్యాపారాలు రాణించడంతో రికార్డు స్థాయిలో లాభం నమోదైంది. సమీక్షా త్రైమాసికానికి కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 5.26 శాతం వృద్ధితో రూ.2.48 లక్షల కోట్లుగా నమోదైనట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో పేర్కొంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ మొత్తం రూ.2.36 లక్షల కోట్లుగా ఉంది. అయితే, ఓ2సీ వ్యాపారంలో ఆదాయం మాత్రం గత ఏడాదితో పోలిస్తే 1.50 శాతం మేర క్షీణించడం గమనార్హం. మెరుగైన ఫలితాలతో ఈ ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించామని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతర్జాతీయంగా అనిశ్చితులు ఉన్నా తొలి త్రైమాసికంలో మంచి ఎబిట్టా నమోదు చేశామని అన్నారు. ప్రధానంగా ఎనర్జీ మార్కెట్ తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. ఓ2సీ వ్యాపారం రాణించిందని ఆయన తెలిపారు.

## ‘కింగ్’ సినిమా షూటింగ్‌లో షారుఖ్ ఖాన్‌కి గాయాలు..?




మనగళం, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న తాజా చిత్రం కింగ్. బాలీవుడ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఈ సినిమా కూడా ఒకటి. ఈ సినిమాకు సుజోయ్ ఘోష్ దర్శకత్వం వహిస్తుండగా.. సిద్ధార్థ్ ఆనంద్ నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. అభిషేక్ బచ్చన్ విలన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. దీపికా పదుకొణె, రాణి ముఖర్జీ, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, అర్షద్ వార్సీ, జైదీప్ అహ్లావత్ వంటి తారలు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో షారుఖ్ గాయపడినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. ‘కింగ్’ సినిమా సెట్స్‌లో షారుఖ్‌కి గాయాలయ్యాయని, ఒక నెల విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆ వార్తలు విన్న షారుఖ్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఈ వార్తలకు సంబంధించి షారుఖ్ ఖాన్ పర్సనల్ మేనేజర్ పూజ దాద్లానీ కూడా ఎటువంటి ప్రకటన చేయలేదు.

## ఎన్టీఆర్, హృతిక్ రోషన్ స్పెషల్ సాంగ్ వచ్చేది అప్పుడేనట..!




మనగళం, జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వార్ 2 . బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రం స్పై జోనర్‌లో తెరకెక్కుతుండగా.. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ హైప్ పెంచేస్తుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ త్వరలోనే విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీలో వచ్చే స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఒకటి వచ్చింది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌పై వచ్చే పాట విడుదల ప్లాన్‌లో మార్పులు చేసిందట యూనిట్. తాజా టాక్ ప్రకారం వార్ 2 స్పెషల్ సాంగ్‌ను సినిమా విడుదలకు కేవలం ఓ వారం ముందు లాంచ్ చేయనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. కొన్ని రోజుల క్రితం ఈ స్పెషల్ సాంగ్‌ను ట్రైలర్ కంటే ముందే లాంచ్ చేస్తారని వార్తలు వచ్చాయి. కానీ తాజా టాక్ ప్రకారం ముందు ట్రైలర్ ఆ తర్వాత స్పెషల్ సాంగ్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారట. యశ్ రాజ్ ఫిలింస్ ఈ సాంగ్ ఎలా ఉండబోతున్నది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేసి క్యూరియాసిటీ పెంచేస్తుంది. తారక్, హృతిక్ రోషన్ డ్యాన్స్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ట్రైలర్ తర్వాత రాబోయే స్పెషల్ సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందోనని అప్పుడే అంచనాలు భారీగానే పెట్టుకున్నారు మూవీ లవర్స్, అభిమానులు. వార్ 2 లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## బాలీవుడ్‌లో శ్రీలీల జోరు..
## ఆ స్టార్ హీరో పక్కన ఛాన్స్ కొట్టేసిన అమ్మడు..






మనగళం, పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన శ్రీలీల.. ధమాకాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టింది. ఈ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ ముద్దుగుమ్మ పేరు మారుమోగింది. దీంతో ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఒక్క ఏడాదిలోనే ఏకంగా అరడజనుకుపైగా సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఆ తర్వాత ఆమె నటించిన స్కంద, ఆదికేశ, ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి అవకాశాలు తగ్గిపోయాయి. వరుసగా ఫ్లాపులతో సతమతమవుతున్న టైంలోనే పుష్ప 2 చిత్రంలో కిస్సిక్ అంటూ స్పెషల్ పాటతో ఆకట్టుకుంది. ప్రస్తుతం తెలుగులో రవితేజతో మాస్ జాతర, పవన్ కళ్యాణ్ జోడిగా ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. ఇటు తెలుగులో చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం హిందీలో కార్తిక్ ఆర్యన్ సరసన ఓ లవ్ స్టోరీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదివరకే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో మరో ఆఫర్ కొట్టేసినట్లుగా తెలుస్తోంది. అతడు మరెవరో కాదు.. రణవీర్ సింగ్. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. రణవీర్ హీరోగా వస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించనున్నట్లు టాక్. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపారని.. త్వరలోనే దీనిపై అఫిషియల్ అనౌన్స్మెంట్ రానుందని ప్రచారం జరుగుతుంది. ఈ చిత్రంలో బాబీ డియోల్ కీలకపాత్రలు నటిస్తున్నారు. రణవీర్ సినిమాతోపాటు శ్రీలీలకు హిందీలో మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం.

హైట్ తక్కువ ఉందని సినిమాల్లోంచి తీసేశారు.. కట్ చేస్తే..

ప్రస్తుతం శ్రీలీల చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె పర్సనల్ విషయాల గురించి నిత్యం ఏదోక రూమర్స్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్ తో శ్రీలీల ప్రేమలో ఉందనే టాక్ నడిచింది. తాజాగా ఈ రూమర్స్ పై క్లారిటీ ఇచ్చింది. షూటింగ్ సమయంలో అమ్మ ఎప్పుడూ తనతో ఉంటుందని.. ఇంకా ప్రేమలో పడే అవకాశం ఎక్కడుంటుందని చెప్పింది.

## ‘హరిహర వీరమల్లు’కి ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్న మేకర్స్

మనగళం, టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియన్ చిత్రం ‘హరి హర వీర మల్లు: పార్ట్ 1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్. పీరియడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జూలై 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. పవన్ అభిమానుల కోసం ఒకరోజు ముందుగానే ఈ సినిమా పెయిడ్ ప్రీమియర్స్‌ని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. విడుదల రోజు ముందు బుధవారం రాత్రి 9.30 గంటలకు ఈ పెయిడ్ ప్రీమియర్ షోలు ఉండబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన బుకింగ్స్ త్వరలోనే విడుదల కాబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా.. బాబీ డియోల్, నాజర్, నార్గిస్ ఫఖ్రీ, అనుపమ్ ఖేర్, సుబ్బరాజు, సునీల్, విక్రమ్‌జీత్ విర్క్, నోరా ఫతేహి వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి %వీవీ% కీరవాణి సంగీతం అందిస్తున్నారు. మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్‌గా, తోట తరణి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఎ.ఎం. రత్నం ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, జ్యోతి కృష్ణ మరియు క్రిష్ జగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ భారీ చిత్రాన్ని ఎ. దయాకర్ రావు మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.



## అందం ఉన్నా అదృష్టం కలిసిరాని చిన్నది..



మనగళం, సినిమా ఇండస్ట్రీలో నటిగా సక్సెస్ కావాలంటే అందం, అభినయం ఉన్నప్పటికీ కాస్త అదృష్టం కూడా ఉండాల్సిందే. హీరోయిన్స్ విషయంలో గ్లామర్ పాత్రతోపాటు.. సక్సెస్ అయ్యేందుకు అదృష్టం సైతం కలిసిరావాలి. పైన ఫోటోలో కనిపిస్తున్న ఈ చిన్నది ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. మొదటి చిత్రంలోనే బోల్డ్ సన్నివేశాల్లో రెచ్చిపోయింది. దీంతో ఒక్కసారిగా ఫిల్మ్ వర్గాల్లో ఈ అమ్మడు హాట్ టాపిక్ అయ్యింది. తొలి చిత్రం సూపర్ హిట్ కావడంతో ఈ బ్యూటీ పేరు మారుమోగింది. ఆ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వస్తాయని భావించారు అంతా. కానీ అలా జరగలేదు. అందం, అభినయంతో కట్టిపడేసినప్పటికీ అనుకున్నంత స్థాయిలో మాత్రం అవకాశాలు రాలేదు. దీంతో ఆడపాదడపా చిత్రాల్లో నటించి మెప్పించింది. అందంతో కుర్రకారు హృదయాలు కొల్లగొట్టిన ఈ చిన్నది కెరీర్ విషయంలో మాత్రం ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేకపోయింది. తెలుగులో వరుసగా పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే ఎక్కువగా గ్లామర్ పాత్రలతో ఫేమస్ అయ్యింది. ఆమె మరెవరో కాదు.. పాయల్ రాజ్ పుత్. ఆర్ఎక్స్ 100 సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఆ త్రవాత వెంకీమామ, డిస్కో రాజా వంటి చిత్రాల్లో నటించినప్పటికీ బ్రేక్ మాత్రం రాలేదు.



## రామాయణంపై దృష్టి పెట్టిన మంచు విష్ణు..
## రావణుడిగా మోహన్ బాబు, రాముడిగా?

మనగళం, ‘కన్నప్ప’ మూవీతో సత్తా చాటిన మంచు విష్ణు, ఇప్పుడు మెగా విజన్‌తో ముందుకెళ్తున్నారు. ‘కన్నప్ప’ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడకపోయినా, విష్ణు నటన మాత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ సినిమాకి ముందు, తర్వాత ఎలాంటి కొత్త ప్రాజెక్ట్ ప్రకటించని విష్ణు.. ఇప్పుడు తన మనసు రామాయణం సినిమా మీద ఉందని అన్నారు. ఇప్పటికే రామాయణం స్క్రిప్ట్ రెడీగా ఉందని, 2009లోనే తమిళ స్టార్ సూర్యని శ్రీరాముడి పాత్రలో నటించమని చెప్పానని, కాకపోతే అప్పట్లో బడ్జెట్ కారణంగా ఆ ప్రాజెక్ట్ వర్కవుట్ కాలేదని చెప్పాడు. తాజాగా ఈ స్క్రిప్ట్‌కి మరోసారి జీవం పోసేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. మంచు విష్ణు మనసులో శ్రీరాముడిగా సూర్య, సీతా దేవిగా ఆలియా భట్, లక్ష్మణుడిగా నందమూరి కళ్యాణ్ రామ్, హనుమంతుడిగా మంచు విష్ణు, రావణాసురుడిగా మోహన్ బాబు, ఇంద్రజిత్ గా కార్తీ, జటాయుగా సత్యరాజ్ ఉన్నారు. ఈ స్టార్ కాస్ట్ చూస్తే ప్రాజెక్ట్ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థమవుతుంది. ‘కన్నప్ప’ కోసం ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ లాంటి బిగ్ స్టార్లను తీసుకురాగలిగిన విష్ణు, ఆలియా భట్‌ను ఈ రామాయణం కోసం తీసుకురావడం పెద్ద సమస్యగా మారకపోవచ్చు. కానీ సూర్య హైట్, స్క్రీన్ ప్రెజెన్స్, తదితర విషయాలు ఎఫెక్ట్ అయ్యే ప్రమాదం ఉందని కొందరు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇప్పటికే రణ్‌బీర్ కపూర్‌తో నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ బాలీవుడ్ రామాయణ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది . రణబీర్ కపూర్, సాయి పల్లవి, యష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది దీపావళికి ఫస్ట్ పార్ట్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సమయంలో మంచు విష్ణు రామాయణంని మొదలు పెడతాడా అనేది ఆసక్తికరంగా మారింది. మంచు విష్ణు తన ‘డ్రీమ్ ప్రాజెక్ట్’గా ఈ పౌరాణిక గాథను తెరపైకి తీసుకురావడమే గాక, అందులో తాను హనుమంతుడిగా నటించాలని భావించడం, అలాగే తన తండ్రి మోహన్ బాబుకు రావణుడి పాత్ర ఇవ్వడం విశేషం. అన్ని అనుకున్నట్లు జరిగితే, మనముందుకు మరో విభిన్నమైన రామాయణం రాబోతున్నదని చెప్పొచ్చు.

## రోహిత్ శర్మ ఆసక్తికర సమాధానం..



మనగళం, టీమిండియాకు నాయకత్వం వహించిన గొప్ప కెప్టెన్లలో రోహిత్ శర్మ ఒకడు. రోహిత్ సారథ్యంలోని టీమిండియా టీ-20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ సాధించింది. టెస్ట్ క్రికెట్‌లో కూడా మెరుగైన ఫలితాలు అందుకుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా వెళ్లింది. అయితే ఈ ఏడాది మే నెలలో రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలిగాడు . ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు రోహిత్ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది.

రోహిత్ టెస్ట్ క్రికెట్ రిటైర్మెంట్ గురించి బీసీసీఐ మాజీ సెలక్టర్ జతిన్ పరంజ్‌పే మాట్లాడారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ రోహిత్‌తో సంభాషణను గుర్తు చేసుకున్నారు. 'రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత నేను అతడితో మాట్లాడాను. తాను టెస్ట్ క్రికెట్‌తోనే కెరీర్ మొదలుపెట్టానని, తనకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం లేదని మీరెలా చెప్పగలరని అడిగాడు' అని జతిన్ చెప్పారు. టెస్ట్ క్రికెట్‌పై ఆసక్తి లేదా అని తాను అడిగినందుకు రోహిత్ ఫీల్ అయ్యాడని కూడా జతిన్ తెలిపారు. 2024-25 సీజన్‌లో రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌లో పేలవ ప్రదర్శన కనబరిచాడు. స్వదేశంలో జరిగిన సిరీస్‌లతో పాటు ఆస్ట్రేలియా పర్యటనలో కూడా నిరాశపరిచాడు. దీంతో అతడిపై విమర్శలు మొదలయ్యాయి. దీంతో ఈ ఏడాది ఇంగ్లండ్ సిరీస్ కోసం జట్టును ఎంపిక చేసే ముందే టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ రోహిత్ సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. రోహిత్ తర్వాత కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించాడు.

## కివీస్ రెండో విజయం



మనగళం, హరారే: ముక్కోణపు టీ20 సిరీసలో న్యూజిలాండ్ జట్టు వరుసగా రెండో విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లతో ఆతిథ్య జింబాబ్వేను ఓడించింది. తొలుత జింబాబ్వే 20 ఓవర్లలో 120/7 స్కోరుకే పరిమితమైంది. మధెవెరె (36), బెన్నెట్ (21) మాత్రమే రాణించారు. మ్యాట్ హెన్రీ (3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. స్వల్ప ఛేదనను కివీస్ 13.5 ఓవర్లలో 122/2 స్కోరుతో పూర్తి చేసింది. కాన్వే (59 నాటౌట్) హాఫ్ సెంచరీ చేయగా, రచిన్ (30) సత్తా చాటాడు. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో న్యూజిలాంట్ టాప్‌లో నిలిచింది. దక్షిణాఫ్రికా (2 పాయింట్లు) ఆ తర్వాతి స్థానంలో నిలవగా, జింబాబ్వే పాయింట్ల ఖాతా తెరవలేదు.

## ఇంగ్లండ్‌లో అడ్డంగా పరువు తీసుకున్న పాకిస్తాన్ ప్లేయర్..

మనగళం, వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 మొదలైంది. ఇందులో భాగంగా పాకిస్తాన్ ఛాంపియన్స్ వర్సెస్ ఇంగ్లాండ్ ఛాంపియన్స్ మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌లో ఓ వింత చోటు చేసుకుంది. పాకిస్తాన్ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ చేసిన ఓ ఈజీ స్టంపింగ్ మిస్సవ్వడం చర్చనీయాంశం అయింది. తన అంతర్జాతీయ కెరీర్‌లో ఎన్నో స్టంపింగ్స్, క్యాచ్‌లు వదిలేసి విమర్శల పాలైన అక్మల్, మళ్ళీ అదే తప్పును పునరావృతం చేయడంతో అభిమానులు, నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. కెప్టెన్ మహ్మద్ హాఫీజ్ 34 బంతుల్లో 54 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత అమీర్ యామిన్ కూడా 13 బంతుల్లో 27 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించాడు. అనంతరం 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఛాంపియన్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 155 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌ను పాకిస్తాన్ ఛాంపియన్స్ 5 పరుగుల స్వల్ప తేడాతో గెలిచింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఫిలిప్ మస్టర్డ్ 58 పరుగులు, ఇయాన్ బెల్ 51 పరుగులతో రాణించినప్పటికీ, తమ జట్టును గెలిపించలేకపోయారు. అయితే, ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఫీల్డింగ్‌లో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో షోయబ్ మాలిక్



బౌలింగ్ చేస్తున్నప్పుడు, ఓపెనర్ ఫిలిప్ మస్టర్డ్ భారీ షాట్ ఆడటానికి క్రీజ్ వదిలి ముందుకు వచ్చాడు. మాలిక్ వేసిన బంతి స్పిన్ అయి బ్యాట్‌ను తప్పించుకొని వికెట్ కీపర్ అక్మల్ చేతుల్లోకి వెళ్ళింది. ఇది చాలా సులభమైన స్టంపింగ్ అవకాశం. కానీ, అక్మల్ బంతిని సరిగా పట్టుకోలేకపోయాడు. బంతి అతని చేతుల్లో నుంచి జారిపోవడంతో మస్టర్డ్ తిరిగి క్రీజ్‌లోకి వెళ్ళిపోయాడు.

## అన్నకు తగ్గ తమ్ముడు.. టీ20లో హాట్రిక్, ఒకే మ్యాచ్ లో 5 వికెట్లు!

మనగళం, టీ20 బ్లాస్ట్ 2025 లో పాకిస్థాన్ మూలాలున్న 17 ఏళ్ల యువ స్పిన్నర్ ఫర్హాన్ అహ్మద్ అదరగొట్టాడు. లంకాషైర్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన హ్యాట్రిక్ తీసి తన జట్టు నాటింగ్‌హామ్‌షైర్‌కు విజయాన్ని అందించాడు. అతని బౌలింగ్‌ను బ్యాట్స్‌మెన్ అర్థం చేసుకోలేకపోయారు. టీ20 క్రికెట్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరఫున హ్యాట్రిక్ తీసిన మొదటి ఆటగాడిగా ఫర్హాన్ నిలిచాడు. లంకాషైర్‌పై ఈ మ్యాచ్‌లో అతను మొత్తం ఐదు వికెట్లు తీసి, తన జట్టుకు 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. ఇంగ్లాండ్ స్టార్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ కు ఫర్హాన్ తమ్ముడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లంకాషైర్ 20 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫర్హాన్ అహ్మద్ స్పిన్ బంతులు లంకాషైర్ బ్యాట్స్‌మెన్‌లను బాగా ఇబ్బంది పెట్టాయి. లంకాషైర్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఫర్హాన్ వరుసగా మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. 127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన నాటింగ్‌హామ్‌షైర్ 16 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి గెలిచింది. ఆరంభంలో నాటింగ్‌హామ్‌షైర్ 14 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినప్పటికీ, టామ్ మూర్స్ 75 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. ఫర్హాన్ అహ్మద్ ఎవరు? ఫర్హాన్ అహ్మద్ 17 ఏళ్ల యువ



స్పిన్నర్. అతను ఇంగ్లాండ్ జట్టు తరఫున ఆడే రెహాన్ అహ్మద్ కి తమ్ముడు. ఫర్హాన్ 2024 అండర్-19 ప్రపంచ కప్‌లో కూడా ఆడాడు. గతేడాది నాటింగ్‌హామ్‌షైర్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అతి చిన్న వయసు ఆటగాడిగా, ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన అతి చిన్న వయసు బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు.

## నటాషాతో విడాకుల తర్వాత హార్దిక్ పాండ్యాకు మరో బ్రేకప్..





మనగళం, భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నటి జాస్మిన్ వాలియాల మధ్య బ్రేకప్ రూమర్‌లు మళ్లీ మొదలయ్యాయి. ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నారని వార్తలు వస్తున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లు, ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో జాస్మిన్, పాండ్యాకు సపోర్టుగా స్టాండ్స్‌లో కనిపించడంతో వారి డేటింగ్ రూమర్‌లు మొదలయ్యాయి. ఒక రెడ్డిట్ యూజర్ "వారు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నారని చూశాను. ఏంటి సంగతి? పీఆర్ రిలేషన్‌షిపా?" అని పోస్ట్ చేశాడు. దీనిపై కొద్దిమంది అభిమానులు స్పందించారు. పాండ్యా, వాలియా ఫోటోలకు ఇచ్చిన అన్ని లైక్‌లను కూడా తీసివేశాడని కొందరు తెలిపారు. హార్దిక్ పాండ్యా తన భార్య నటాషా స్టాంకోవిచ్తో పెళ్లయి నాలుగేళ్ల తర్వాత విడాకులు తీసుకున్నాడు. అధికారిక ప్రకటనలో ఇద్దరూ పరస్పర అంగీకారంతో విడిపోయినట్లు, అయితే తమ కుమారుడు అగస్త్యను కలిసి చూసుకుంటామని వెల్లడించారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు వాలియా వచ్చి పాండ్యాకు మద్దతు తెలపడంతో వారిద్దరూ డేటింగ్ చేస్తున్నారని ఊహాగానాలు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా, హార్దిక్ పాండ్యా సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025 లో టీమ్ ఇండియా తరఫున తిరిగి ఆడనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ జట్లు పాల్గొనే అవకాశం ఉంది. ఇది యూఏఈలో నిర్వహిస్తారు. అయితే, అధికారిక తేదీలు ఇంకా ప్రకటించలేదు. భారత్ 2023లో 50-ఓవర్ల ఆసియా కప్‌ను గెలిచి డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉంది. అయితే, రాబోయే టోర్నమెంట్ 20-ఓవర్ల ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇది వచ్చే సంవత్సరం జరిగే టీ20 ప్రపంచ కప్‌కు జట్లకు సిద్ధం కావడానికి సహాయపడుతుంది.

## బుమ్రా ఉంటే టీమిండియాకు ఓటమేనా.. లెక్కలు చూస్తే షాక్ అవ్వాల్సిందే మామా

మనగళం, ఇంగ్లాండ్ పర్యటనలో భారత క్రికెట్ జట్టు మొదటి 3 టెస్ట్ మ్యాచ్‌లలో 2 మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది. సిరీస్ ప్రారంభానికి ముందు, ఈ లెక్కలు ఎవ్వరూ పట్టించుకోలేదు. ఎందుకంటే, టీమిండియా సీనియర్ ఆటగాళ్ల రిటైర్మెంట్‌తో ఈ సిరీస్‌లోకి ప్రవేశించింది. ఇటువంటి పరిస్థితిలో టీమిండియా విజయంపై ఉన్న ఓకే ఒక్క ఆశ స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శనపై ఆధారపడి ఉంటుందని భావించారు. కానీ, జట్టు గెలిచిన మ్యాచ్‌లో బుమ్రా భాగం కాలేదు. ఇది బుమ్రాతోపాటు టీమిండియా గురించి మరోసారి షాకింగ్ నిజాన్ని బయటపెట్టింది. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌తో టీమిండియా ఇంగ్లాండ్ పర్యటన ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో, స్టార్ ఫాస్ట్ బౌలర్ బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్‌ను ఇబ్బందుల్లో పడేశాడు. అయితే, ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో, శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు తిరిగి విజయం సాధించింది. ఈ టెస్ట్ నుంచి బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు.

బుమ్రా లేకుండానే భారత జట్టు విజయం..

లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్ నుంచి బుమ్రా తిరిగి వచ్చాడు. యాదృచ్ఛికంగా స్టార్ పేసర్ మళ్ళీ 5 వికెట్లు తీసుకున్నాడు. కానీ, ఈసారి కూడా భారత జట్టు ఓడిపోయింది. బుమ్రా లేనప్పుడు కూడా, టీమిండియా అనుభవం లేని బౌలింగ్ బలంగా ఉందని నిరూపితమైంది. ఇంగ్లాండ్‌ను ఓడించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. 2021 బ్రిస్బేన్ టెస్ట్‌లో కూడా ఇలాంటిదే జరిగింది. అక్కడ బుమ్రాతో సహా చాలా మంది సీనియర్ ఆటగాళ్ళు జట్టులో లేరు కానీ భారత జట్టు ఆ మ్యాచ్‌లో గెలిచి చరిత్ర సృష్టించింది.

ఇలా చెప్పడానికి, చదవడానికి, వినడానికి వింతగా అనిపించవచ్చు. కానీ, ఈ ఫలితాల తర్వాత, బుమ్రా సమక్షంలో భారత జట్టు ఎక్కువ మ్యాచ్‌లను ఓడిపోయిందని చూపించే గణాంకాలు బయటకు రావడం ప్రారంభించాయి. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ బుమ్రా 2018లో దక్షిణాఫ్రికా పర్యటనలో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి అతను 47 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. భారత జట్టు వీటిలో 20 గెలిచింది. 23 ఓడిపోయింది. 4 డ్రా అయ్యాయి. ఈ విధంగా, టీమిండియా విజయ శాతం 42.55గా ఉంది. కానీ, ఈ సమయంలో, భారత జట్టు బుమ్రా లేకుండా 27 మ్యాచ్‌లు ఆడి, 19 మ్యాచ్‌లను గెలిచి 70.37 శాతం విజయం సాధించింది. అయితే, 5 మాత్రమే ఓడిపోయింది.

ఇది టీమిండియా గెలుపు, ఓటముల గణాంకాలు..

ఈ విధంగా గణాంకాలను పరిశీలిస్తే, బుమ్రా లేకపోవడంతో భారత జట్టు విజయం సాధిస్తుందని, 31 ఏళ్ల బౌలర్ ఎంత బాగా రాణించినా, అతని ఉనికి చాలా సందర్భాలలో ఓటమికి దారితీస్తుందని స్పష్టమవుతుంది. కానీ, ఈ గణాంకాల వెనుక ఉన్న నిజం భిన్నంగా ఉంటుంది. నిజానికి, బుమ్రా ఆడిన 47 మ్యాచ్‌లలో 35 మ్యాచ్‌లు ఆసియా వెలుపల జరిగాయి. అక్కడ గెలవడం ఎప్పుడూ అంత సులభం కాదు. మరోవైపు, ఈ కాలంలో అతను లేకుండానే టీం ఇండియా ఆడి గెలిచిన చాలా మ్యాచ్‌లు భారతదేశంలోనే జరిగాయి. ఇటువంటి పరిస్థితిలో, టీమిండియా తన స్పిన్నర్ల బలంతో దేశీయ పరిస్థితులలో ఎక్కువ మ్యాచ్‌లను గెలిచింది. అలాగే, గత సంవత్సరం పెర్త్‌లో బుమ్రా టీమిండియా విజయానికి స్టార్ అని మర్చిపోకూడదు.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310